


# ఇదే న్యాయం

కె. తాయారమ్మ

**రాత్రి పన్నెండు గంట లవుతోంది. ఆ నిశ్శబ్ద నిశీథిలో గడియారం శబ్దం తప్ప మరేదీ వినిపించడం లేదు. జనావళి కష్టాల్ని మరిచేది ఆ సమయంలోనే.**

**ఆ సమయంలో తనకి కేటాయించిన గదిలో మంచం మీద నిద్ర పట్టక అటూ ఇటూ కదులుతోంది మిత్రవింద. ఆమెలో ఆలోచనలు కందిరీగల్లా చుట్టుముడుతున్నాయి.**

'తనిప్పుడు ఈ ఊరెందుకు వచ్చింది? అన్నయ్య ఆప్యాయతకి కరిగిపోయి వద్దనుకుంటూనే వస్తుంది ఇక్కడికి. అన్నయ్య సుబ్బారావు దేవుడు. కానీ వదిన సూర్యమణి?

ఆమెని కూడా తను తప్పు పట్టలేదు. తల్లిదండ్రులు లేని తనని అన్నా వదినలే తల్లిదండ్రులై సాకారు. కానీ ఇప్పుడు వదినతో చిన్న మార్పు కనిపిస్తోంది. దానికి కారణం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. తను ఇప్పుడు వచ్చి పొరపాటు చేసిందా?' మరోసారి అనుకుంది!

మరోసారి గడియారం మ్రోగింది. రాత్రి రెండు గంటలయింది. అప్పుడే ఒక రోజు కరిగిపోయి రెండు గంటలయిందన్నమాట! స్కూల్లో పెద్ద మాస్టారు చెబుతూ ఉండేవారు 'నువ్వు చెయ్యాలనుకున్న పని వెంటనే చెయ్యి! దాన్ని వాయిదా వెయ్యకు' అని.

నిజమే! ప్రతిదీ అంతే! నిర్ణయం వెంటనే తీసుకోవాలి. ఏ ప్రలోభాలకు లోబడకూడదు. తరువాత పశ్చాత్తాపడకూడదు. ఇది అవివేకుల లక్షణం!

ఒక్కసారి ఆమె అంతరంగంలో క్రితం రోజు ఉదయం జరిగిన సంఘటన గుర్తొచ్చింది. తను అంతవరకు న్యూస్ పేపర్ చదువుకుని, బాత్‌రూమ్ వైపుగా నడవబోయి ఏవో మాటలు వినపడి ఠక్కున ఆగిపోయింది.

వదిన సూర్యమణి, కోడలు మైత్రి కలిసి మాట్లాడుకుంటున్నారు వంటింట్లో.

"అమ్మా! ఆవిడగారికి కాస్త చిక్కటి కాఫీ ఇవ్వమ్మా! లేకపోతే తరువాత నన్ను సాధించిపోస్తుంది" అంటోంది మైత్రి.

గతుక్కుమంది మిత్రవింద. "ఈ మాట లంటున్నది మైత్రేనా? అమాయకంగా తన వెంట వెంటే తిరుగుతున్న మైత్రేయి అంతరంగం ఇదా?"

"అవునమ్మా ఆవిడగారికి అన్నీ చేసిన తరువాతే నీకు చేస్తాను! ఆవిడ పుట్టినట్లుగా నువ్వు పుట్టలేదుగా! అసలు మీ నాన్నగారికి బుద్ధి లేదు. అపురూపంగా చెల్లెల్ని కూడా రమ్మని రాశారు. తగుదునమ్మా అంటూ ఈవిడగారొచ్చి కూర్చుంది. ఇంక నీ ముద్దు ముచ్చట్లేం జరుగుతాయి?" సూర్యమణి గొంతులో జీర ధ్వనిస్తోంది.

మిత్రవింద కాలికింద భూమి పగిలినట్లయింది. 'తను ఎంత పొరపాటు చేసింది?' మరోసారి అనుకుంది.

మరి వినాలనిపించలేదు. మౌనంగా బాత్రూమ్ వైపుగా సాగిపోయింది. వదిన తప్పులేదు. మైత్రేయి ఆమె కన్నబిడ్డ.

"నువ్వు మిత్ర! ఆమె మైత్రి. మీరిద్దరూ నా రెండు కళ్లు" అంటాడు అన్నయ్య. కానీ ఇదెక్కడి సారూప్యం? ఎంతవరకు సబబు? ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిచింది మిత్ర విందకి. వదిన ముఖంలో ఎలాంటి భావం ద్యోతకం కాకపోయినా, తను మాత్రం గిల్టీగానే ఫీలవసాగింది. తనకిష్టమైనవన్నీ వండి కొసరి వడ్డించినా తినాలనిపించలేదు.

"ఇదిగో సూర్యా! మా చెల్లాయి మిత్రకి ఇష్టమైనవన్నీ వండు! అన్నట్టు పనస పొట్టు పొతోళీ అంటే మిత్రకి చాలా ఇష్టం. బజార్నుంచి తెప్పించి వండు, అన్నట్లు నీ కూతురు మైత్రేయికేం కావాలో అవి కూడా చేసి పెట్టు" అన్నయ్య ఆఫీసుకెళ్తూ ఆర్డర్స్ జారీ చేసి వెళ్లాడు!

"నా కూతురు మీకు కూతురు కాదు కాబోలు!" వదిన సణుగుడు తన చెవులని తాకి చిన్నగా నవ్వుకుంటుంది తను.

"ఇది సహజం. ఎవళ్ల సంపత్తి వాళ్లది. తన ఇల్లు తన సంసారం తనది! వదిన సంసారం వదినది. గుణసుందరి కథలో రాజుగారు తన కూతుళ్ళు ముగ్గుర్నీ అడుగుతాడు. "అమ్మా! నీ భాగ్యమా? నా భాగ్యమా?" అని. పెద్దవాళ్ళిద్దరూ నీ భాగ్యమే నాన్నా! అంటారు. గుణసుందరి మాత్రం నీ భాగ్యం నీది, నా భాగ్యం నాది అని కరాఖండీగా చెబుతుంది. నిజానికి ఎవరి భాగ్యం వారిది.

దూరంగా తొలికోడి కూసింది. నిద్రాదేవి కరుణించలేదు మిత్రవిందని. తనకేమయ్యింది వాళ? ఆలోచనలు తెగడం లేదు. అన్నయ్య, వదిన తనని పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నారు. అయినా ఏదో తెలియని అసంతృప్తి.

గతం వర్తమానాల మధ్య ఆమె మనసు ఊగిసలాడుతోంది. తను అన్నయ్యకంటే పద్దెనిమిదేళ్ళ చిన్నది. అంత పెద్ద వయసున్న కొడుకు ఉండడంతో అమ్మ సిగ్గుపడిందట మళ్ళీ బిడ్డని కనడానికి. కానీ దేవుడిస్తే ఏం చేస్తాం? అని నాన్న ఓదార్చారట అమ్మని. తనని భూమిమీద పడేసి అమ్మ కన్ను మూసిందట! మరొక మూడు నెలలకి నాన్న కూడా కన్ను మూశారట ఏదో జబ్బు వచ్చి!

తనని నష్టజాతకురాలని ఆడిపోసుకుంది లోకం!

అన్నయ్య తనని ఎత్తుకు పెంచాడు. నాన్న ఉద్యోగం అన్నయ్యకి వచ్చింది. పనిపిల్లకి తనని అప్పగించి ఆఫీసుకి వెళ్ళి వచ్చేవాడు అన్నయ్య. ఆ వయసులో ఉండే సరదాలన్నీ చంపుకున్నాడు అన్నయ్య తన కోసం.

"ఎన్ని జన్మలకైనా ఇలాంటి అన్నయ్యనే ప్రసాదించు దేవుడా!" అని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఉంటుంది తను అనుక్షణం.

తనకి ఏడెనిమిదేళ్ళ వయసులో అడుగు పెట్టింది వదినమ్మ ఆ ఇంట్లో. "నా చెల్లెలంటే నాకు పంచప్రాణాలు. ఆమెని కంటికి రెప్పలా చూసుకోవాలి నువ్వు" అన్నాడు అన్నయ్య వదినతో.



## కక్ష సాధింపా!

'ముసాఫిర్' హిట్టయిందని ఆ చిత్ర యూనిటంతా ఆనందంగా ఉంటే సమీరారెడ్డి మాత్రం భట్ యూనిట్ మీద చిర్రుబుర్రులాడుతోంది. 'మర్డర్' సినిమాకి ముందు సమీరాని అడిగారు. షూటింగ్‌కి సిద్ధమనుకున్న చివరి క్షణంలో సమీరారెడ్డి ప్రక్కకి తప్పుకుంది. కారణమేంటయ్యా అంటే, పూర్తిగా తనను సెక్సీ డాల్‌గా అందులో చూపించేలా ఉంది కథ అని చెప్పింది సమీరా. అది మనసులో పెట్టుకునే భట్ ముసాఫిర్‌లో అంతకన్నా ఘోరంగా తన చేత ఎక్స్‌పోజింగ్ చేయించాడన్నది ఈవిడగారి కోపం. ఈ సంగతి ముందు తెలియదంటారా?

వదినమ్మ తనని కంటిలో రెప్పలా చూసింది. యుక్త వయసు రాగానే పెళ్ళి చేశాడు అన్నయ్య తనకి. యోగ్యుడైన భర్త, మంచి ఉద్యోగం, వెనువెంటనే తనకి మగ పిల్లవాడు కలగడంతో అన్నయ్య ఆనందానికి అంతు లేకుండా పోయింది. వదినమ్మ ముఖం చిన్నబోయింది. అప్పటికి ఆమెకి సంతానం లేదు. ఏ దేముడు కరుణించాడో మరొక ఏడాదికి అన్నయ్యకి ఆడపిల్ల పుట్టింది. "నీకు కోడలు పుట్టింది మిత్రా" అంటూ పొంగిపోయాడు అన్నయ్య.

"మేనకోడలు పేరు మైత్రేయి. మంచి పేరు. యాజ్ఞవల్కుడు అను మహర్షి, భార్య పేరు మైత్రేయి. నువ్వు మిత్రా. ఆమె మైత్రీ. ఇద్దరూ స్నేహాన్ని పంచి ఇచ్చేవాళ్ళే" అంటాడు అన్నయ్య.

అన్నయ్య కళ్ళలో ఎనలేని సంతృప్తి.

కాలగర్భంలో ఏళ్ళు గడిచాయి. పిల్లలిద్దరూ పెరిగి పెద్దవాళ్ళయ్యారు. మంచి చదువులు, ఉద్యోగాలు. వాళ్ళ పెళ్ళికి ఎలాంటి అభ్యంతరం కనిపించలేదు. వివాహబంధంతో వాళ్ళిద్దర్నీ ఒకటి చేశారు తామిద్దరూ.

పండంటి మనవడు కలిగాడు. ఆనందాల అంచులు చూశారు తాము.

కోడలు టీచరు చేస్తోంది తమ ఊళ్ళోనే. అన్నయ్య కూతుర్ని అత్తవారింటికి పంపుతూ ఓ షరతు విధించాడు. "మిత్రా నీ పుట్టిల్లూ ఇదే, మైత్రి పుట్టిల్లూ ఇదే. అందుచేత మీరిద్దరూ నా ఇంటికి పుట్టరికానికి ఒకేసారి రావాలి. పసుపు కుంకాలు ఇద్దరూ సమంగా పట్టుకెళ్ళాలి" అంటూ.

అది మొదలు అత్తాకోడలూ ఒకేసారి వస్తున్నారు పుట్టింటికి. కాని.. కానీ ఇందులోని అనౌచిత్యాన్ని గ్రహించలేకపోయింది తను. మైత్రికి వాళ్ళు తల్లిదండ్రులు!" తనకి...?

"నానమ్మా లే " అంటూ మనవడు వచ్చి తట్టి లేపే వరకు లేవలేదు. ఇంతవరకు ఆలోచనలతో మునిగిపోయింది తను.

స్నానాదికాలు ముగించుకుని, కాఫీ ఫలహారాల తరువాత అంది మిత్రవింద. "అన్నయ్యా నే వెళ్తాను అక్కడ మీ బావగారూ,

(మిగతా 42వ పేజీలో చూడండి)

## నా కల



కలగంటి నేను ఒకనాడు
కనిపించే నాకు కలలో
కల్మషం లేని నాయకులు
అంగుష్ఠమాత్రపు వినాయకులు
కట్నాలు కోరని కుర్రాళ్ళు
కానుకలడగని ఆడబిడ్డలు
కల్తీలేని పచారీలు
కలలుతీర్చే ప్రచారాలు
గుమ్మపాలలాంటి అమ్మ పాలతో
పెరిగే పాపాయిలు
పరికిణీ ఓణీలలో అలరారే
ముద్దుగుమ్మల్లాంటి అమ్మాయిలు
పాలు, పళ్ళూ, నీళ్ళు, పానీయాలు
ఎక్కడ చూసినా కొల్లలు కోకొల్లలుగ
పావలాకే దొరికే ఫలహారాలు
ఎటుచూసినా ఆనందం, ఆహ్లాదం,
ఉల్లాసం
రామరాజ్యపు నాటి స్వచ్ఛమైన
మనస్సుతో మసిలే మనుష్యులు
రావణుల జాడలేని రాజ్యాలు
ఇంతలో నా కల చెదిరిపోయింది
మరో ప్రపంచం కరిగిపోయింది

– ఆకెళ్ళ వెంకటసుబ్బలక్ష్మి

## ఇదే న్యాయం

(39వ పేజీ తరువాయి)

మీ అల్లుడూ కూడా ఇబ్బంది పడతారు" అని.

"వంట మనిషి వుంది కదా మిత్రా" అయినా నువ్వొచ్చి ఎన్నాళ్ళయ్యింది? సెలవులేగా అన్నాడు సుబ్బారావు.

"నాకు సెలవులతో పనేముందన్నయ్యా! మైత్రిని సెలవులయ్యే వరకు వుంచుకొని పంపించు. నేనెప్పుడైనా రాగలను" అంది అన్నీ సర్దుకుంటూ.

మౌనం వహించాడు సుబ్బారావు.

"అమ్మా ఆవిడగారికి మంచి చీర పెట్టు. నాకు ఎలాంటి చీర పెట్టినా పరవాలేదు!" మరో డైలాగు కోడలి నోటినుంచి వింది.

చిన్నగా నవ్వుకుంది మిత్రవింద. అందరి దగ్గర వీడ్కోలు తీసుకుని రైలెక్కింది. రైల్లో సీటుకి ఆనుకుని అనుకుంది. "ఇదేం బాగు? కోడలిది తనది ఒకటే పుట్టిల్లు, అయినా కోడలికి తను అత్తా? ఏ కోడలికైనా అత్తగారి నుంచి దూరంగా కొన్నాళ్ళపాటు వుండాలని వుంటుంది. పుట్టింట్లో గారాలు పోవాలని వుంటుంది. అత్తింట్లో ఒదిగి ఒదిగి వుండే కోడలు, పుట్టినింట్లో మహారాణిలా వుండాలనుకుంటుంది. అలాంటిది అత్తగారితో పుట్టింటికేమిటి? మరీ చోద్యం కాకపోతే" ఈ సత్యాన్ని ఇన్నేళ్ళ తరువాత గ్రహించింది.

చిరుదరహాసం కలిగింది మిత్రవింద పెదాల మీద.

అనుకోకుండా వచ్చిన మిత్రవిందని చూసి విస్తుపోయారు ఆ తండ్రీ కొడుకులు.

"మీ అన్నయ్య ఇంత వేగంగా పంపించాడా మిత్రా!" అని ఒకరంటే, "మీ అన్నయ్యని వదిలి రాగలిగావా?" అని ఇంకొకరు జోక్ చేశారు.

"మిమ్మల్ని వదిలి ఉండలేక వచ్చేశాను!" అంటూ తప్పించుకుంది మిత్రవింద.

"ఇదిగో మా వదినమ్మ ఈ పోచంపల్లి పట్టుచీర పెట్టింది" అంటూ పసుపు లైట్ కలర్ కాంబినేషన్లో చీర చూపించింది మిత్రవింద ఆ ఇద్దరికీ.

కాలం పరిగెడుతోంది. మరో సంవత్సర కాలం గిర్రున తిరిగింది. వేసవి సెలవు లొచ్చాయి.

సుబ్బారావు చెల్లెల్ని, కూతుర్ని పుట్టినింటికి పిలవడానికి వచ్చాడు.

"అన్నయ్యా! నేనిప్పుడు చిన్న పిల్లను కాను పుట్టింటికి రావడానికి. మైత్రిని తీసుకెళ్ళు!" అంది దృఢంగా.

"మిత్రా! ఏమంటున్నావు?" సన్నని తడి కనులలో మెరుస్తుండగా ప్రశ్నించాడు సుబ్బారావు.

"అదంతే అన్నయ్యా! మైత్రిని నీ వెంట తీసుకెళ్ళు!"

కూతుర్ని తీసుకుని గుమ్మం దాటుతున్న సుబ్బారావుని చూస్తూ అనుకుంది మిత్రవింద. "అత్తా కోడలూ ఒకే చోట ఉంటే బోరు కొట్టదూ? ఇద్దర్నీ ఒకే చోట ఉండమనడం ఏం బాగు? అందుకే ఈ ఏర్పాటు! ఇది న్యాయం కూడా!"

"అన్నయ్యా! నువ్వెప్పుడూ నాకు దేవుడివే!" అనుకుంటూ లోపలికి నడిచింది మిత్రవింద. ❋

